పేదల జీవితాల్లో సంక్షేమ కాంతులు

- ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



గార్లదిన్నెలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం వారు గార్లదిన్నె శివాలయం నుంచి బస్టాండ్ సర్కిల్, బీసీ కాలనీల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ఆయా కుటుంబాలకు ఏమేరకు ప్రయోజనం చేకూరిందో కరపత్రాల ద్వారా వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందన్నారు. పార్టీలు, కుల మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా వలంటీర్లు ఇంటి వద్దే సంక్షేమ పథకాలు అందిస్తుండడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకొని అధికారులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని గుర్తు చేశారు. అదేవిధంగా అభివృద్ధి, సంక్షేమం రెండు సమానంగా ప్రజలకు అందిస్తున్నామన్నారు. గతంలో చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన ప్రజల ఇంటి ముంగిటకే పథకాలు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు. ఏదైనా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రాకపోయిన వాటిని పరిశీలించి, అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచు సుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, వైస్ ఎంపీపీ కుంచం రామోహన్మస్‌రెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పాలిఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ పరంధామ, ఉప సర్పంచ్ షేక్షావలి, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ విజయభాస్కర్, హౌసింగ్ ఏఈ విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

తాడిపత్రి టౌన్: పట్టణంలోని 31వ వార్డు శ్రీనివాసపురం(శ్రీకృష్ణదేవరాయ విగ్రహం) నుంచి బుధవారం ఉదయం 7: 30 గంటలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

గుంతకల్లు రూరల్: చింతలాంపల్లి గ్రామంలో బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ కాలనీ వద్ద నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హాజరవుతారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

క్లుప్తంగా

తాగునీరు వృథా చేయొద్దు



స్పాట్ డెలివరీ ట్యాంక్ లీకేజీలను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న

గుంతకల్లుటౌన్: తాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ప్రజలకు సూచించారు. మంగళవారం 2వ వార్డులోని సంతోష్‌నగర్‌లో ఆయన పర్యటించి తాగునీటి సమస్యలపై ఆరా తీశారు. స్పాట్ డెలివరీ ట్యాంక్ లీకేజీలను గమనించి వెంటనే మరమ్మతు చేయించాలని సంబంధిత వార్డు కార్యదర్శులను ఆదేశించారు. వార్డు సచివాలయ, వాలంటీర్ల సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఖాతాలో సొమ్ము మాయం

గుత్తి: పట్టణంలోని జెండా వీధికి చెందిన మహ్మద్ సిరాజుద్దీన్ అనే యువకుడు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కాడు. తన బ్యాంకు(ఎస్‌బీఐ) ఖాతాలో ఉన్న రూ.4,600 సైబర్ నేరగాళ్లు కాజేశారు. ఈ మేరకు మంగళవారం అతడి సెల్ ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. బాధితుడు వెంటనే బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేశాడు.

దాహార్తి తీర్చడం పుణ్యకార్యం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ వెంకటరామిరెడ్డి, జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు

గుత్తి: వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం పుణ్యకార్యమని సీఐ వెంకటరామిరెడ్డి, గుత్తి స్పెషల్ సబ్ జైలు సూపరింటెండెంట్ మహేశ్వరుడు పేర్కొన్నారు. పట్టణంలోని కోట వీధిలో ఆర్కాలజీ కార్యాలయం ఆవరణలో మంగళవారం కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చౌదరి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ చలి వేంద్రాన్ని వారు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు విజయ భాస్కర్‌ను అభినందించి సన్మానించారు. కోట సంరక్షణ సమితి యువజన కన్వీనర్ చిరంజీవి, అధ్యక్షులు నాని, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత రాము, సీనియర్ ఉపాధ్యాయులు దేశాయి నాగరాజు, కోట సిబ్బంది చైతన్య పాల్గొన్నారు.

స్వర్ణకార కుటుంబాలకు ఆర్థికసాయం

తాడిపత్రి: అల్లా రఖా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఇద్దరు స్వర్ణకార కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు రంజాన్ తోఫా అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న చింతలప్ప వీధికి చెందిన స్వర్ణకారుడు యర్రగుడి ఇస్మాయిల్‌తో పాటు నవరంగ్‌టాకీస్ వీధికి చెందిన మరొక స్వర్ణకారుడు మహబూబ్‌బాషాకు రూ.5 వేల చొప్పున నగదుతోపాటు రంజాన్ తోఫాను సొసైటీ అధ్యక్షుడు కలైగర్ మహమ్మద్ అయూబ్‌బాషా అందజేశారు. కార్యక్రమంలో నజీర్ బాషా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టైర్లలో మేటి 'ఎంఆర్ఎఫ్'



టైర్ల షోరూమ్‌ను ప్రారంభిస్తున్న జగదీశ్వరరావు

పామిడి: వాహనదారులకు ఎంతో సౌలభ్యంతో పాటు సురక్షిత ప్రయాణానికి తోడ్పడే టైర్లలో మేటి ఎంఆర్ఎఫ్ అని నెల్లూరు ఎంఆర్ఎఫ్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జగదీశ్వరరావు అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో పామిడిలో ఏర్పాటు చేసిన ఎంఆర్ఎఫ్ షోరూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఎక్కువ కాలం మన్నికతో పాటు నాణ్యతతో కూడిన టైర్లలో రారాజు ఎంఆర్ఎఫ్ అన్నారు. వాహనదారులు షోరూమ్‌లోని ఆటోమేటిక్ టైర్ ఛేంజింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొప్రైటర్ జీ రవిప్రకాష్‌రెడ్డి, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న నార్పల సత్యనారాయణరెడ్డి

నార్పల: ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని వైఎస్సార్‌సీపీ నేత, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి సూచించారు. స్థానిక ఉయ్యాలకుంట కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దిందన్నారు ప్రతి విద్యార్థి బాగా చదివి తల్లితండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సర్పంచు మన్నీల సుప్రియ, ఎంపీటీసీ బాలనాగి భాగ్యలక్ష్మి, పేరెంట్స్‌కమిటీ చైర్మన్ శివ, నాయకులు బాలనాగి బాలకృష్ణ, గోపాల్, శివయ్య, పెద్దన్న, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించడమే లక్ష్యం



విద్యార్థులకు గ్లాసులను అందజేస్తున్న నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే జగనన్న గోరుముద్ద పథకం లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి తెలిపారు. మంగళవారం హనుమేష్‌నగర్‌లోని మహాత్మాగాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రభుత్వం అందించే రాగిజావ తాగడానికి అవసరమైన గ్లాసులను నైరుతిరెడ్డి అందజేశారు. నైరుతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య, వైద్యం అభివృద్ధికి సీఎం జగన్ విప్లవాత్మక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. పాఠశాల హెచ్ఎం అమీనాబీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

గుంతకల్లు రూరల్: నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నారాయణ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే నారాయణ విద్యాసంస్థలు అడ్మిషన్లకు తెరలేపాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి వారి వైపుకు తిప్పుకునే పనిలో పడ్డారన్నారు. వెంటనే నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే సూరీడుకు ఘన నివాళి





సూరీడు సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి

యల్లనూరు: దివంగత నేత, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి(సూరీడు) 18వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం తిమ్మంపల్లిలో ఆయన ఘాట్ వద్ద జరిగాయి. సూరీడు సమాధిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. సూరీడు సమాధి వద్ద ఆయన భార్య కళావతి, తాడిపత్రి, ధర్మవరం ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి , కౌన్సిలర్ హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమాజానికి సూరీడు చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ ఫలాలు



చింతలాయపల్లెలో కరపత్రాలు అందిస్తున్న నాయకులు

యాడికి: ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైస్ ఎంపీపీ చెన్నప్ప, సచివాలయాల మండల కన్వీనర్ శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతలాయపల్లె, బోయరెడ్డిపల్లె, పెన్నా సిమెంట్ కాలనీల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు తెలియజేశారు. అనంతరం సీఎం పాలనపై సంతృప్తిగా ఉన్న ఇళ్లకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు రామిరెడ్డి, జయమ్మ, వలంటీర్లు శ్రీనివాసులు, మంజుల, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

పామిడి: మండలంలోని నెమళ్లపల్లి, వంకరాజుకాల్వ గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు ధనుంజయ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఇంటింటి తిరిగి ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఆయా ఇళ్ల యజమానులతో అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

కొండమ్మకు ఎంపీ పరామర్శ



కొండమ్మను పరామర్శిస్తున్న ఎంపీ రంగయ్య

బుక్కరాయసముద్రం: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మనేరి కొండమ్మను అనంతపురం ఎంపీ తలారి రంగయ్య మంగళవారం పరామర్శించారు. కొండమ్మ అనారోగ్యంతో అనంతపురంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. విషయం తెలుసుకున్న ఎంపీ ఆస్పత్రికి చేరుకుని కొండమ్మ ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పరంగా మెరుగైన వైద్యం అందించేలా చూస్తామని పేర్కొన్నారు.

రైల్వేజోన్‌గా గుంతకల్లును అప్‌గ్రేడ్ చేయాలి

గుంతకల్లు: దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం(రాయలసీమ)లో ఉన్న గుంతకల్లు డివిజన్‌ను రైల్వేజోన్ అప్‌గ్రేడ్ చేయాలని రైల్వేజోన్ సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం డీఆర్ఎం కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వేలో గుంతకల్లు డివిజన్ అత్యధిక ఆదాయం గడిస్తూ ముందంజలో ఉందన్నారు. రైల్వేజోన్‌గా ఏర్పాటు చేయడానికి అన్ని వసతులు ఉన్నాయన్నారు. విశాఖపట్నంలో ఇప్పటికే అభివృద్ధి చెందిన నగరాల్లో 9వ స్థానంలో ఉందని గుర్తు చేశారు. విశాఖలో రైల్వేజోన్ ఏర్పాటు చేయడం కన్న వెనుకబడిన గుంతకల్లులో ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇటీవల గుంతకల్లుకు వచ్చిన రైల్వే సహాయ మంత్రి రావుసాహెబ్ పాటిల్ దన్వే దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. రైల్వేజోన్ సాధన సమితి నాయకులు గుర్రం సూర్యనారయణ, రమేష్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



నీటితో అగ్నిమాపక సిబ్బంది విన్యాసం

గుంతకల్లు రూరల్: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ జిల్లా సహాయ అధికారి కేపీ లింగమయ్య సూచించారు. అగ్నిమాపక శాఖ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం గుత్తి రోడ్డులోని రాజమాత ఇండస్ట్రీస్, మణికంఠ, వినాయక గ్యాస్ ఏజెన్సీ, ఉరవకొండ రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద అగ్నిమాపకశాఖ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా గ్యాస్ గోడౌన్లు, పెట్రోల్ బంక్‌లు తదితర ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు ఏర్పడినపుడు వాటి నివారణ చర్యలను డెమో ద్వారా చేసి చూపించారు.

తాడిపత్రి టౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శ్రీనివాసపురం సమీపంలోని పెట్రోల్ బంకులో అగ్ని, గ్యాస్, సిలెండర్ ప్రమాదాలపై వాహదారులకు మాక్ డ్రిల్ ద్వారా ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ మోహన్‌బాబు, సిబ్బంది రామయ్య, రామాంజనేయులు, నవీన్, షకీల్, శ్రీనివాసులు మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

తాడిపత్రి టౌన్: స్థానిక జయనగర్‌కాలనీ ప్రసాద్ స్కూలులో మంగళవారం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా పాఠశాల హెచ్ఎం సుధారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జేఎన్‌టీయూ అనంతపురం ఫార్మసీ ప్రిన్సిపాల్ గోపినాథ్‌ముఖ్య హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అలంరించారు.

సేవాలాల్‌ను దర్శించుకున్న బీజేపీ ఉపాధ్యక్షుడు



చుబావోకు స్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న ట్రస్టు అధ్యక్షుడు

గుత్తి రూరల్: సేవాగఢ్ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, నాగాలాండ్‌కు చెందిన ఎం.చుబావో మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన చుబావోకు ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకుడు మారుతీప్రసాద్ ప్రత్యేక పూజలు చేసి స్వామిపై ఉంచిన శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను చుబావోకు అందించారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ట్రస్టు అధ్యక్షుడు జగన్నాథరావు, ఉపాధ్యక్షుడు కేశవనాయక్ ఆలయ విశిష్టత, సేవాలాల్ ఆలయ నిర్మాణం, తదితర విషయాలను చుబావోకు వివరించారు. అనంతరం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుమతి సురతాని, చుబావో వ్యక్తిగత కార్యదర్శి కిశోర్, ట్రస్టు వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాయక్, సంయుక్త కార్యదర్శి అశ్వత్థ నాయక్, కోశాధికారి బాలనాయక్ పాల్గొన్నారు.

యర్రగుంట్లలో ట్రైనీ కలెక్టర్ పర్యటన



అంగన్‌వాడీ కార్యకర్తతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

గార్లదిన్నె: యర్రగుంట్లలో మంగళవారం ట్రైనీ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం భవనాన్ని పరిశీలించారు. పశువైద్యశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం యర్రగుంట్ల చెరువు, జగనన్నకాలనీలో పర్యటించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో వీఆర్‌ఓ ఆదినారాయణ ట్రైనీ కలెక్టర్‌కు వీఆర్‌ఓ విధులు, రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఇదిలా ఉండగా ట్రైనీ కలెక్టర్ శిక్షణలో భాగంగా వీఆర్‌ఓ విధులపై గార్లదిన్నె మండలంలో మే 8 వరకు ఉంటారని డీటీ రామకృష్ణారెడ్డి తెలిపారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ



వృద్ధులకు దుస్తులు అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తాడిపత్రి టౌన్ : అక్కన్నపల్లి ఝాన్సీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ మాజీ ప్రెసిడెంట్ మెయినుద్దీన్ సహకారంతో క్లబ్ సభ్యులు దుస్తులు పంపిణీ చేశారు. ఆలాగే వాటర్ కూలర్‌ను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు హరినాథరెడ్డి, సభ్యులు రాజేశ్వరి, మైనుద్దీన్, రాజానాయుడు, సంజీవరెడ్డి, నాగేశ్వరరెడ్డి, అనురాధ, నాగవాణి పాల్గొన్నారు.

మజ్జిగ కేంద్రం ప్రారంభం



మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రమణమ్మ

తాడిపత్రి: గన్నెవారిపల్లి కాలనీలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నేత కురువ రామశేఖర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ కేంద్రాన్ని జెడ్పీటీసీ కురువ రమణమ్మ ప్రారంభించారు. పట్టణ ప్రజలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని జెడ్పీటీసీ సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ రంగనాథరెడ్డి, గన్నెవారిపల్లి కాలనీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహిళపై కట్టెలతో దాడి



గాయపడిన రాజమ్మ

పుట్లూరు: ఎల్లుట్ల గ్రామంలో ఇంటి స్థలం విషయంలో రాజమ్మ అనే మహిళపై కట్టెలతో దాడి చేశారు. గ్రామానికి చెందిన అదెప్ప, సాయి అనే వ్యక్తులు తనతో పాటు తన భర్త రంగనాథ్‌లపై దాడి చేసినట్లు బాధితురాలు పోలీసులకు పిర్యాదు చేసింది. ఈ ఘర్షణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు.

ఘనంగా మాస శివరాత్రి

పామిడి: స్థానిక భోగేశ్వరాలయంలో మంగళవారం మాస శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులు రామేశ్వరశర్మ, చంద్రాశర్మ, అనిల్ భోగేశ్వరుడిని శోభాయానంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శివ, దుర్గా అష్టోత్తర పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరణతో ఆలయం మార్మోగింది. ఇదిలా ఉండగా స్థానిక కొండూరురోడ్డులోని అంకాలమ్మ, కుంటెమ్మ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో భక్తాదులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.



అలంకరణలో భోగేశ్వరుడు

మే 11న వృత్తి విద్యా కోర్సులకు ఇంటర్వ్యూలు

తాడిపత్రి టౌన్: స్థానిక వాటర్ వర్క్ రోడ్డులోని శ్రీసత్యసాయి లక్ష్మీనారాయణస్వామి గ్రామీణ వృత్తి విద్యా శిక్షణా కేంద్రంలో (ఆర్‌వీటీసీ) నిరుద్యోగ యువకులకు గ్రామీణ వృత్తి విద్యాకోర్సులకు ఉచిత శిక్షణ, వసతి కోసం మే నెల 11న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తాడిపత్రి కో ఆర్డినేటర్ గంగాధర్ తెలిపారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో శిక్షణ పొందుబోవు నిరుద్యోగులకు ఉచిత విద్య, వసతి, భోజనం, దుస్తులు, పనిముట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ పాసు లేదా ఫెయిల్ అయిన గ్రామీణ నిరుద్యోగులు శిక్షణకు అర్హులని, మూడు నెలలపాటు (90రోజులు) శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, ప్లంబింగ్, గృహోపకరణాల(ఫ్యాన్లు, మిక్సీ, కూలర్, ఐరన్‌బాక్స్, ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్) మరమ్మతుపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9912948080, 7842246787, 8639848866 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా సతామి వేడుకలు

గుత్తి రూరల్: రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించే సతామి(లైలతుల్ ఖద్ర్) వేడుకలు మంగళవారం రాత్రి వైభవంగా జరుపుకున్నారు. గుత్తి, గుత్తి ఆర్ఎస్‌తో పాటు కొత్తపేట, ఊటకల్లు, బసినేపల్లి, పెద్దొడ్డి, అబ్బేదొడ్డిలో మసీదులను విద్యుత్ దీపాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పవిత్ర రంజాన్ మాసంలోని 26వ ఉపవాసం ముగిసిన అనంతరం ఇస్లాం క్యాలెండర్ ప్రకారం 27వ రోజు ప్రారంభమవుతుంది. దీంతో సతామి పేరిట రాత్రి ముస్లింలు జాగారణ చేసి తరావీహ్ నమాజులు చదువుతారు. ఈ సందర్భంగా మసీదుల్లో ఇమామ్‌లు బయాన్‌లు చేశారు. సతామి రోజు రాత్రి పవిత్ర ఖురాన్ అవతరించిందని ఈ రాత్రి జాగారం చేస్తే వెయ్యి నెలల పాటు చేసే ఆరాధనలతో సమానం అని ఇమామ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు రాత్రంగా నమాజులు చదివి అల్లాకు ఇబాదత్ చేశారు. సతామిని పురస్కరించుకొని మసీదులు కిటకిటలాడాయి.

ముళ్లకంపల తొలగింపు

యల్లనూరు: పాతపేటలో స్త్రీశక్తి భవనం పక్కనే ఉన్న నాయిబ్రాహ్మణ కాలనీకి వెళ్లే రహదారి కంపచెట్లతో అల్లుకుపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి అనుచరుడు నాయకుడు నాగేశ్వరరెడ్డి జేసీబీ సాయంతో ముళ్లకంపలను తొలగించారు. బుధవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరుకానున్నారు. నాగేశ్వరరెడ్డి నివాసానికి ఆ రహదారిలో రావాలంటే కంపచెట్లు అడ్డు ఉన్నాయి. రాత్రి వేళల్లో ఈ దారిలో వెళ్లేందుకు పాదాచారులు, వాహనదారులు ఇబ్బందిపడేవారు. పంచాయతీ అధికారులకు తెలిపినప్పటికీ స్పందించకపోవడంతో సొంత ఖర్చులతో పనులు చేయించానని నాగేశ్వరరెడ్డి తెలిపారు.